క్లుప్తంగా

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం



హెచ్ఎం శాంత రాజును సన్మానిస్తున్న ఎమ్మెల్సీ గోపిమూర్తి

యలమంచిలి: నారినమెరక పంచాయతీ గవళ్ల పేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాంత రాజు ఉపాధ్యాయ విరమణ చేసిన సందర్భంగా ఆదివారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి శాంతరాజు పనితీరును అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఇసుకపల్లి శ్రీధర్‌వర్మ, ఉప సర్పంచ్ శేఖర్‌బాబు, ఎంఈఓ వాణి, రిటైర్డ్ తెలుగు టీచర్ బుంగా జెస్సీకళ, జై భీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గెడ్డం సునీల్ గవాస్కర్, వలవల విష్ణు బాలాజీ, యూటీఎఫ్ నాయకులు పోలిశెట్టి క్రాంతికిరణ్, గుత్తిందీవి శ్రీనివాసరావు, సంఘ అధ్యక్షులు సంసోన్, వెంకటరమణ, పొలు, మోహన్ రావు, నరసింహారావు, తిరుమలరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం

భీమవరం: న్యూ ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 21న మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి షేక్ ఖాసీం చెప్పారు. సోమవారం పోటీల బ్రోచర్స్‌ను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆవిష్కరించారు. ప్రస్తుత తరుణంలో ఆరోగ్య పరిరక్షణ ప్రధానమని, బాడీ బిల్డింగ్ క్రీడ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. యువత క్రమశిక్షణతో క్రీడల పట్ల శ్రద్ధ కనబర్చడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ఖాసీం మాట్లాడుతూ మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలు భీమవరం పట్టణంలోని బీవీరాజు, వీరమ్మ పార్క్ సమీపంలోని డాక్టర్ అంబేద్కర్ భవనంలో జరుగుతాయన్నారు.

లంబోదరా.. వెళ్లిరావయ్యా

వైభవంగా ఊరేగింపులు

పెనుగొండ: మండలంలో వాడవాడల గణపతి నవరాత్రి మహోత్సవాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. గణపతి ఆలయాలు నవరాత్రి పందిళ్లలో పూజలు అందుకున్న గణపతి విగ్రహాలను సమీప కాలువలు, సిద్ధాంతం వశిష్ట గోదావరి కేదార్ ఘాట్లలో నిమజ్జనం చేస్తున్నారు. నిమజ్జనంలో అపశృతులకు తావు లేకుండా ఉత్సవ కమిటీలు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ శాఖలు హెచ్చరిస్తున్నాయి. గణపతి నవరాత్రుల్లో భాగంగా 6వ రోజు సోమవారం మండలంలోని సిద్ధాంతం చింతలపాలెం శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర స్వామిని పువ్వులతో అలంకరించిన ప్రత్యేక వాహనంపై ఉంచి కేరళ వాయిద్యాలు, నిలువెత్తు శివాజీ ప్రతిరూపాలతో గ్రామంలో ఊరేగించారు. సిద్ధాంతం కర్ని భక్తుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర స్వామిని ప్రత్యేక పూజల అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి వశిష్ట గోదావరిలో స్వామి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. వడలి కాపుల శ్రీ భద్రాద్రి సీతారామాలయం తూర్పు వీధి, తూర్పు వీధి గౌడ సంఘం, తూర్పు తెల్లగా కాపు సంఘం రాతి రామాలయం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర స్వామిని గ్రామంలో ఊరేగించారు. అనంతరం వశిష్ట గోదావరిలో స్వామి ప్రతిమలను నిమజ్జనం చేశారు.

ఘన వీడ్కోలు

పెనుమంట్ర: గణపతి నవరాత్రి మహోత్సవాలు ఆరో రోజు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలమూరు వేప చెట్టు సెంటర్లో శ్రీ గణేష్ యూత్, వెలగల వారి పాలెం రామాలయం వద్ద యూత్ ఆధ్వర్యంలో ఉత్సవాలు కొనసాగుతున్నాయి. పెనుమంట్ర ఇంద్రేశ్వరస్వామి ఆలయ ఆవరణలో శివాలయం యూత్ ఏర్పాటుచేసిన ప్రతిమకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారిని పూల రథంపై ఉంచి గ్రామోత్సవ నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజు, సాయి రాజుల ఆధ్వర్యంలో గోస్తినిలో గణపతి ప్రతిమను నిమజ్జనం చేశారు.

ఉత్సాహంగా నిమజ్జనాలు

యలమంచిలి: వినాయక విగ్రహాల నిమజ్జనాలు జోరుగా సాగుతున్నాయి. చవితి వెళ్లి ఐదు రోజులు పూర్తయిన సందర్భంగా సోమవారం గణనాథులను వాహనాలపై ఉంచి మంగళ వాయిద్యాలు, తీన్‌మార్ డప్పులు, బాణసంచా కాల్పులతో గ్రామ వీధుల్లో ఊరేగిస్తున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు రంగులు పూసుకుంటూ, డాన్సులు చేస్తూ అలరిస్తున్నారు. ఊరేగింపుగా తమ ఇళ్లకు వస్తున్న వినాయకునికి మహిళలు హారతులిచ్చి వీడ్కోలు పలుకుతున్నారు. అనంతరం గోదావరి నదిలో వినాయకుని విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్నారు.



పెనుమంట్ర : ఆలమూరు వేపచెట్టు సెంటర్లో శ్రీ గణేష్ యూత్ గణపతి ప్రతిమ



యలమంచిలి : నిమజ్జనానికి వెళ్తున్న గణనాథుడు



పెనుగొండ: ఊరేగుతున్న చింతలపాలెం శెట్టిబలిజ సంఘం గణనాథుడు



పెనుగొండ: సిద్ధాంతం కర్ని భక్తుల సంఘం ఆధ్వర్యంలో..



పెనుమంట్ర : శివాలయం యూత్ గణపతి గ్రామోత్సవం

పీజీఆర్ఎస్‌కు ఫిర్యాదుల వెల్లువ



ఆర్డీఓ రాజుకు ఫిర్యాదు అందిస్తున్న నాయకులు

నరసాపురం: స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వ్యవస్థ (పీజీఆర్ఎస్)కు డివిజన్‌లోని పలు మండలాల నుంచి మొత్తం 47 ఫిర్యాదులు అందినట్టు ఆర్డీఓ దాసి రాజు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ నేత కాకిలేటి ఆనంద్ కుమార్ సోషల్ మీడియాలో తనకు వచ్చిన ఓ పోస్టును వేరే గ్రూపుల్లో పార్వర్డ్ చేసినందుకు నరసాపురం టౌన్ సీఐ బి.యాదగిరి తనను స్టేషన్‌కు పిలిచి బండబూతులు తిట్టి, తప్పుడు కేసుల్లో ఇరికించేస్తానని బెదిరించారని, కొందరు జనసేన నాయకులతో తప్పుడు ఫిర్యాదులు ఇప్పించారని ఫిర్యాదు చేశారు. తనకు న్యాయం చేయాలని కోరారు. సీపీఎం నేతలు కవురు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు 216 జాతీయ రహదారి మరమ్మతులు చేయాలని ఫిర్యాదు చేశారు. పలు సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు బదిలీచేసి పరిష్కరించాలని ఆదేశించామని ఆర్డీఓ తెలిపారు. కార్యక్రమంలో డివిజన్‌లోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్పందనకు 4 ఫిర్యాదులు

ఆకివీడు: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు నాలుగు ఫిర్యాదులు అందినట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ మార్కండేయేశ్వరరావు సోమవారం చెప్పారు. స్థానిక చినకాపవరం డ్రైయిన్ గట్టుపై ఆక్రమణల షెడ్లు, వాటికి అక్రమంగా ఇచ్చిన కరెంటు కనెక్షన్లు తొలగించలేదని మోరా రామిరెడ్డి ఫిర్యాదు చేశారన్నారు. ఎంఈఈ శాఖ ఆధ్వర్యంలో స్థానికంగా తనిఖీలు ఎన్ని చేయాలి, చేస్తున్నారు, లేబర్ యాక్టు ఎంత మందికి అమలు అవుతుందని వివరాలు తెలియజేయాలని మరో ఫిర్యాదు చేశారన్నారు. మండలంలో పలు చోట్ల ప్రమాదభరితంగా వాహనాలు నడుపుతున్నారని, వాహనంపై ముగ్గురు, నలుగురు కూర్చుని వేగంగా నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రామిరెడ్డి ఫిర్యాదు చేశారన్నారు. చెరుకుమిల్లి గ్రామంలో సరిహద్దు రైతు చెరువు తవ్విన మట్టిని తన పొలంలో వేస్తున్నారని, ఆక్రమించుకోవాలని చూస్తున్నారని రైతు పెరుమాళ్ల తిరుపతమ్మ ఫిర్యాదు చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

నిత్యాన్నదానానికి రూ.2 లక్షల విరాళం

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి నిత్యాన్నదాన కార్యక్రమానికి పట్టణానికి చెందిన దాత రేపాక కృష్ణకుమారి రూ.2 లక్షల చెక్కును విరాళంగా సోమవారం ఆలయ కార్యనిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావుకు అందజేశారు. దాతను శాలువతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేసినట్టు ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. ఇప్పటి వరకు నిత్యాన్నదానానికి రూ.35 లక్షలు సమకూరిందని, మరో రూ.15 లక్షలు సమకూరిస్తే రూ.50 లక్షలు అవుతుందని చెప్పారు. నిత్యాన్నదానం ప్రారంభించడానికి అవకాశం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ పసుపులేటి వాసు, అర్చకులు కిష్టప్ప, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



దాత కృష్ణకుమారిని సత్కరిస్తున్న ఆలయ ఈఓ

ఇరువర్గాల ఘర్షణపై కేసులు నమోదు

భీమవరం: భీమవరం వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని గునుపూడిలో వినాయకచవితి సందర్భంగా ఇరువర్గాల మధ్య జరిగిన కొట్లాటలో కేసు నమోదు చేసినట్లు సోమవారం పోలీసులు తెలిపారు. ఆదివారం వినాయక నిమజ్జనం సందర్భంగా రెండు వర్గాలవారు ఘర్షణ పడ్డారని ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నేడు వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు

నరసాపురం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించనున్నట్టు నరసాపురం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు కామన బుజ్జి తెలిపారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు ముందుగా రైల్వేస్టేషన్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో దివంగత మహానేత వైఎస్‌కు నివాళులర్పించి, అక్కడి నుంచి కాలినడకన ర్యాలీగా స్టీమర్‌రోడ్డు జంక్షన్‌వద్దకు చేరుకుని అక్కడున్న అక్కడున్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తామని వివరించారు. పార్టీ శ్రేణులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు పాలకొల్లు నియోజకవర్గంలో..

పాలకొల్లు సెంట్రల్: దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం నియోజకవర్గంలో నిర్వహించనున్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) ఆధ్వర్యంలో ఉదయం 9.30 గంటలకు పార్టీ కార్యాలయం వద్ద, 10.30 గంటలకు స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించనున్నట్టు పార్టీ కార్యాలయం నుంచి పేర్కొన్నారు. యలమంచిలి, పాలకొల్లు, పోడూరు మండలాల్లో పెద్దఎత్తున రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కార్యక్రమాలకు పార్టీ గ్రామ సర్పంచ్‌లు, జెడ్పీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సోషల్ మీడియా మిత్రులు, మహిళలు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు ఆచంటలో..

పెనుగొండ: ఆచంటలో మంగళవారం ఉదయం 10గంటలకు దివంగతం డాక్టర్ వైఎస్సార్ 16వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకులు జక్కంశెట్టి చంటి, సుంకర సీతారామ్, కోట వెంకటేశ్వర రావు తెలిపారు. ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర పీఏసీ మెంబర్, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పాల్గొంటారని పేర్కొనానరు. వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, వైఎస్సార్ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

‘కూటమి’ మోసం.. అర్హులకు అన్యాయం

యలమంచిలి: వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారం చేజిక్కించుకోవాలంటే కార్యకర్తలు, నాయకులు పార్టీ పటిష్టానికి కృషి చేయాలని ఆపార్టీ మండల కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్‌బాబు అన్నారు. చింతదిబ్బ గ్రామంలో సోమవారం నిర్వహించిన పార్టీ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వ మోసాలను ఇప్పటికే ప్రజలు గ్రహించారన్నారు. యువతకు, మహిళలకు, రైతులకు, అర్హులైన పింఛన్ దారులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నెలా రూ.1500 ఇస్తానని మహిళలను, ఉద్యోగం లేకుంటే నిరుద్యోగ భృతి ఇస్తానని యువతను, యూరియా సరఫరా చేయకుండా రైతులను, కొత్త పింఛన్లు ఇవ్వకుండా వృద్ధులు, వితంతువులను ఏడిపిస్తున్నారని వివరించారు. ఇవన్నీ ప్రభుత్వం మంజూరయ్యేలా ప్రజా పోరాటాలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని స్టాలిన్‌బాబు కోరారు. అనంతరం గ్రామ కమిటీ, మండల కమిటీ, అనుబంధ కమిటీలపై చర్చించారు. సమావేశంలో మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు కవురు గోపి, వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు, పార్టీ సీనియర్ నాయకులు వినుకొండ రవి, బోనం బులి వెంకన్న, బొంతు వెంకట కర్ణారెడ్డి, పాలంకి శ్రీనివాసరావు, గుర్రాల వెంకట్రావు, చెల్లుబోయిన శివకృష్ణ, చెల్లుబోయిన నాగేశ్వరరావు, బొంతు రత్నంరాజు, తెన్నేటి శ్రీను, దాకే సూర్యారావు, చెల్లుబోయిన కాశీ విశ్వనాథం, తానేటి సురేష్, జల్లి ప్రవీణ్, అంబటి నాగరాజు, బొంతు కిరణ్, కడలి పుల్లారావు, పితాని చంద్రశేకర్, దాకే చక్రవర్తి, బొంతు సందీప్, బొంతు సురేష్‌బాబు, గణపాబత్తుల ఏసుబాబు, కుక్కల బాలచంద్రన్, గుడాల సురేష్, కళ్యాణం గంగాధరరావు, మంద హరికుమార్, అనిశెట్టి ధర్మారావు, పోలుకొండ వెంకట్, సిర్రా నాగరాజు, పితాని శ్రీను, కడిమి బాలు, కాండ్రేకుల బాబి తదితరులు పాల్గొన్నారు.



చింతదిబ్బ సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు రాజశేఖరరెడ్డి

ఆకివీడు: ప్రతి నాయకుడ్ని, కార్యకర్తను పేరు పెట్టి పిలిచే గొప్ప నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్.నర్సింహరాజు అన్నారు. స్థానిక నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి నివాసంలో సోమవారం రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమంపై ముఖ్య నాయకులు, కార్యకర్తలో చర్చించారు. ఈ సందర్భంగా నర్సింహరాజు మాట్లాడుతూ ఉండి నియోజకవర్గానికి, రాజశేఖరరెడ్డికి అనుబంధం ఉందన్నారు. ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత నియోజకవర్గానికి రెండు పర్యాయాలు రావడమే కాకుండా నియోజకవర్గంలో ఐదేళ్లలో 800 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. నియోజకవర్గంలో పేదల ఇళ్ల కోసం ఆయన చేసిన సేవలు పేద ప్రజల హృదయాల్లో గూడు కట్టుకున్నాయన్నారు.ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల సొంత ఇంటి కలను నెరవేర్చారని, సొంత ఇంటిలో పేద ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని నర్సింహరాజు చెప్పారు. ప్రజలకు మంచినీరందించేందుకు రూ.30 కోట్లతో పైప్‌లైన్ విస్తరణ పనులకు ఆయన స్వయంగా ఆకివీడు వచ్చి శంఖుస్థాపన చేశారని చెప్పారు. పైప్‌లైన్ విస్తరణ పనులు వేగంగా జరిగినా తరువాత వచ్చిన ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గంలో విద్యుత్ పనులకు 220 కేవీ సబ్ స్టేషన్, 33 కేవీ సబ్ స్టేషన్లు నిర్మాణం పూర్తి చేశారని నర్సింహరాజు చెప్పారు. ఆరోగ్యశ్రీ, ఫీజురీయంబర్స్‌మెంట్, పంచాయతీల అభివృద్ధి, 108, 104, జలయజ్ఞం, రైతులకు ఉచిత విద్యుత్ వంటి ఎన్నో పథకాల్ని అమలుజేశారని నర్సింహరాజు చెప్పారు. అటువంటి మహనీయుడు రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడని పేర్కొన్నారు.



వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులతో సమీక్షిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్

సీఎం చంద్రబాబువి ఆర్భాటపు ప్రకటనలు

వీరవాసరం: ప్రజల సమస్యలు పరిష్కరించడంలో సీఎం చంద్రబాబువి ఆర్భాటపు ప్రకటనలని భీమవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ చినిమిల్లి వెంకట్రాయుడు పేర్కొన్నారు. వీరవాసరం మండలంలోని తోలేరు, పంజా వేమవరం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇష్టానుసారంగా ఎన్నో అబద్ధపు హామీలు, బూటకపు మాటలు చెప్పి అధికారంలోకి కూటమి ప్రభుత్వం రావడం జరిగిందన్నారు. అధికారం చేపట్టి ఏడాదిన్నర కావస్తున్నప్పటికీ ప్రజలకు ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో నెరవేర్చలేదన్నారు. ఎమ్మెల్సీ, శెట్టిబలిజ విభాగం వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన పార్టీ ఒక్క వైఎస్సార్ సీపీ మాత్రమే అని అన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలకు ఏ చిన్నపాటి సమస్య వచ్చిన అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరూ పార్టీ పటిష్టతకు పాటుపడాలన్నారు. నూతనంగా ఎంపికైన తోలేరు, పంజా వేమవరం కమిటీ సభ్యులను అభినందించారు. పంజా వేమరంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చవాకుల సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి మానుకొండ ప్రదీప్‌కుమార్, డివిడి ప్రసాద్, కడలి శ్రీరాములు, మండపాక రాంబాబు, కోడి శ్రీనివాసు, రావూరి నాగరాజు, పంజా సురేష్, మల్ల రాజు, మేక శ్రీనివాసు, వీరవల్లి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ చినిమిల్లి వెంకట్రాయుడు